Andhra prabha D- 07/01/14

మంగళవారం, 7 జనవరి 2014

# సివిల్ ఇంజనీర్ల ప్రతిభతోనే అద్భుత కట్టడాలు

## మెట్రో ఎండి ఎన్‌విఎస్‌రెడ్డి

**కుత్బుల్లాపూర్, జనవరి 6 (కెఎన్ఎన్) :** విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యం లో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు సోమవారం బాచుపల్లి కళాశాల ఆవరణంలో ప్రారంభమైంది. దేశ, విదేశాలకు చెందిన సివిల్ ఇంజినీరింగ్ ప్రముఖులు ఈ సదస్సులో పాల్గొని సివిల్ ఇంజినీర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి 10 మంది విదేశీయులు తమ రీసెర్చ్ పేపర్లను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వి. ఎస్ రెడ్డి తన అధ్యక్షోపన్యాసంలో సివిల్ ఇంజినీర్లు ఎదుర్కొంటున్న సవాళ్లు గురించి ప్రసంగించారు. సివిల్ ఇంజినీరింగ్ అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు తల్లి లాంటి దన్నారు. సివిల్ ఇంజినీర్ల ప్రతిభ వల్లే ప్రపంచ నలు మూలల్లో అద్భుతమైన కట్టడాలు ఆవిష్కృతమయ్యాయని తెలిపారు. ఆధునిక ప్రపంచ అధిక జనాభా సమస్యతో సతమతమవుతున్నదన్నారు. వారికి కావాల్సిన అవసరాలకు అందించడం పెను సవాల్‌గా మారిందన్నారు. ఆధునీకత వల్ల రవాణా సమస్య పెరిగిందని తెలిపారు. ఈ సవాళ్లను ఎదుర్కొంటూనే తాము మెట్రో రైల్‌కు ఆధునికంగా వేగంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులు శ్రద్ధతో చదివినప్పుడే వారు ఎంచుకున్న పాఠ్యాంశాల్లో విషయాన్ని గ్రహించగలన్నారు. టెలికాం రంగంలో ఎంతో అభివృద్ధి సాధించారని తెలిపారు. చివరగా మెట్రోరైలు సివిల్ ఇంజినీర్ల ప్రతిభ వల్లే ఈ పథకం రూపొందిందన్నారు. డిఎన్‌రావు, సత్యనారాయణ, సిడి. నాయుడు, జె.ఎం.నాయుడు, మల్లీశ్వరరావు, మల్లిక విదేశీ ప్రముఖులు పాల్గొన్నారు.

